రాగం:  బౌళి
తాళం:  ఆది

శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ
శ్రీమన్నారాయణ నీ శ్రీపాదమే శరణు

1. కమలాసతీముఖకమల కమలహిత
కమలప్రియ కమలేక్షణ
కమలాసనహిత గరుడగమన శ్రీ
కమలనాభ నీ పదకమలమే శరణు

2. పరమయోగిజన భాగధేయ శ్రీ
పరమపూరుషా పరాత్పరా
పరమాత్మ పరమాణురూప శ్రీ
తిరువేంకటగిరిదేవ శరణు